


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం, జూన్ 5, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఉత్పత్తికి ముందే మండుతున్న 'ఇథనాల్'



పెద్ద ధన్వాడలో ఫ్యాక్టరీ వాహనాలపై స్థానికుల దాడి

పరిశ్రమలకు వ్యతిరేకంగా ప్రజల నిరసనలు

గతంలో దిలావర్‌పూర్.. తాజాగా పెద్ద ధన్వాడలో ఆందోళన

ఈ పరిశ్రమలతో కాలుష్యం పెరిగిపోతుందని ఆగ్రహం

ధాన్యం ఆధారిత ఇథనాల్ తయారీపైనే అభ్యంతరాలు

రాష్ట్రంలో ఇథనాల్ తయారీ కోసం 31 సంస్థలు దరఖాస్తు



## విజయోత్సవంలో అపశ్రుతి

ఐపిఎల్‌లో విజేతగా నిలిచిన

ఆర్‌సిబి జట్టు సన్మాన కార్యక్రమంలో విషాదం

బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో తొక్కిసలాట.. 11మంది మృతి

బెంగళూరు: క్రికెట్‌లో రాయల్ ఛాలెంజ్ బెంగళూరు (ఆర్సీబీ) విజయోత్సవ వేడుక 11 మంది ప్రాణాలను బలిగొంది. 50 మందికి గాయాలు అయ్యాయి. వీరిలో ఆరుగురు పరిస్థితి విషమంగా ఉంది. స్థానిక ప్రఖ్యాత చిన్నస్వామి స్టేడియంలో ఈ దారుణ ఘటన జరిగింది. మృతులలో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఐపిఎల్‌లో కర్నాటకకు చెందిన ఆర్‌సిబి జట్టు విజయం సాధించడంతో కర్నాటక రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యపు కర్నాటక క్రికెట్ అసోసియేషన్ (కెసిఎ) బుధవారం పెద్ద ఎత్తున విజయోత్సవ సభ ఏర్పాటు చేసింది. ఎందరో రాజకీయ నేతలు, సినీ దిగ్గజాలు, పలు రంగాలకు చెందిన వారు, వేలాదిగా తరలివచ్చిన ఈ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగి, ఊపిరాడని స్థితిలో 11 మంది దుర్మరణం చెందారు. కార్యక్రమం ఇక్కడి విధాన్ సౌధ ఆవరణలో ఏర్పాటు అయింది.



## అది కాంగ్రెస్ కమిషన్

కెసిఆర్‌ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం కమిషన్

రాజకీయ దురుద్దేశంతోనే నోటీసులు

బనకచర్లను రేవంత్‌రెడ్డి ఎందుకు అడ్డుకోవడం లేదు?

8మంది బిజెపి ఎంపిలున్నా.. రాష్ట్రానికి 8 రూపాయలు రాలేదు

ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నాలో కవిత

## నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు



మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణం

లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన పొంగులేటి

ఖమ్మం: ఇందిరమ్మ ఇళ్లలో అర్హులందరికీ న్యాయం చేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మొదటి విడతలో భాగంగా అందజేస్తున్నామని ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, పేదవారి పట్ల ప్రేమ అభిమానాలు ఉన్నాయని తెలిపారు. బుధవారం ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సత్యనారాయణపురంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ

మిగతా 2లో

## బీజేపీ ఎంపీ.. కాంగ్రెస్‌కు వత్తాసు

బాబా ఫసీయుద్దీన్‌కు బాసటగా రఘునందన్

జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో కాంగ్రెస్ నేతకు వకాల్తా

కార్పొరేటర్‌కు మద్దతుపై సభ్యుల విస్మయం



హైదరాబాద్: బీఆర్ఎస్ నేత మృతికి కారణమైన నగరంలోని బోరబండ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ బాబా ఫసీయుద్దీన్ వ్యవహారంలో ఎంపీ రఘునందన్ చేసిన వ్యాఖ్యలు విస్మయానికి గురిచేశాయి. మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎక్స్ అఫీషియో సభ్యుడి హోదాలో ఎంపీ రఘునందన్‌రావు సమావేశానికి హాజరయ్యారు. బాబా ఫసీయుద్దీన్‌ను సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ కార్పొరేటర్లు సభలో డిమాండ్ చేశారు. జోక్యం చేసుకున్న ఎంపీ రఘునందన్‌రావు బాబా ఫసీయుద్దీన్‌కు

మిగతా 2లో



## ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

ఆసుపత్రిని సందర్శించిన మంత్రి దామోదర

డైట్ కాంట్రాక్టర్ తొలగింపు

కలుషిత ఆహారంతోనే రోగులకు అస్వస్థత

హైదరాబాద్/శ్రీనగర్‌కాలనీ: ఎర్రగడ్డలోని మానసిక వైద్యశాలలో కలుషితాహారం తిని ఒకరు మృతి చెందడంతోపాటు 92 మంది అస్వస్థతకు గురైన ఘటనపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ ఘటన గురించి తెలుసుకున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం ఉదయం ఆసుపత్రిని సందర్శించారు. సంఘటనకు గల కారణాలను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనితను అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు

మిగతా 2లో

## ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టం

ఉద్యోగ సంఘాల ఐకాస

సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పదవీ విరమణ వయసు పెంచొద్దన్న సంఘాల నేతలు



హైదరాబాద్: 'కొన్నేళ్లుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్నీ ఒకేసారి చేయలేకపోయాం. ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన' అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. గురువారం మంత్రివర్గ సమావేశం జరగనున్న నేపథ్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ భట్టి, సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులు సచివాలయంలో బుధవారం ఉద్యోగ సంఘాల ఐకాస నేతలతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ

మిగతా 2లో

## కొత్త రేషన్ కార్డుల దందా!




మధ్యవర్తులుగా మీ సేవ కేంద్రాల ఆపరేటర్లు

కొంత ముట్టజెప్పితే చేతికి పక్షం రోజుల్లో కార్డు

లేనిపక్షంలో పెండింగ్‌లో క్షేత్రస్థాయి విచారణ

ఇదీ గ్రేటర్‌లో కొత్త రేషన్‌కార్డుల పరిస్థితి

# వాచ్య తండాలో ఇందిరమ్మ ఇల్లు కావాలని వేడుకుంటున్న శోభ!



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండలంలోని వాచ్య తండాలో ఇందిరమ్మ ఇల్లు కావాలని ఇంటి ముందు నిలబడి తన పిల్లలతో వేడుకుంటున్న వితంతురాలు శోభ, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు,అదే వాచ్యతండాలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్లకు అర్హులుగా ప్రకటించిన వారికి ఇండ్లు ఉన్నట్లు, భూములు, పొలాలు ఉన్నట్లు తెలుస్తుంది, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక చేసిన నాయకులు ఎవరో... వారికి ఈ నిరుపేద శోభ కనపడలేదా..! ఆ తండాలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల జాబితా రావడంతో శోభ భోరుమని ఏడుస్తూ.! ప్రభుత్వాన్ని వేడుకుంటుంది తంగడపల్లిలో అన్ని అర్హతలు ఉన్న నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని తంగడపల్లి రోడ్డుపై పడుకుని నిరసన తెలిపిన పాలకుర్ల రాజు, భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో అదుపులోకి తీసుకొని విడుదల చేసిన పోలీసులు ఈ విషయాలపై తంగడపల్లి వాచ్యతండాలోని యువకులు వాట్సాప్ గ్రూపులలో వాళ్ల ఆవేదనను పంచుకున్నారు. కాంగ్రెస్ నాయకులు ఇకనైనా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో ఆచి చూచి ఎంపికలు చేయండి

## ఈ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లుకు అర్హురాలు కాదా!



# రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు

**హైదరాబాద్:** రాజకీయ దురుద్దేశంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. మొత్తం తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లేనని..మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో తెలంగాణ జాగృతి హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ధర్నాలో కవిత పాల్గొని మాట్లాడారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడం కేసీఆర్ చేసిన తప్పా ? తెలంగాణను అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలబెట్టడం తప్పా? అంటూ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కాదు.. అది కాంగ్రెస్ కమిషన్, రాజకీయ కమిషన్ కాళేశ్వరం అంటూ విమర్శించారు. ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని.. ఆ ప్రాజెక్టులో 21 పంప్ హౌస్‌లు, 15 రిజర్వాయర్లు, 200 కిలోమీటర్ల మేర టన్నెల్ ఉందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో 1500 కిలోమీటర్ల మేర కాలువలు ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎత్తిపోసిన మట్టితో దాదాపు 300 పిరమిడ్లు కట్టవచ్చునని.. కాళేశ్వరంలో వాడిన స్టీల్‌తో వంద ఈఫిల్ టవర్లు కట్టవచ్చన్నారు. కాళేశ్వరంలో పోసిన కాంక్రీట్‌తో 50 బూర్జు ఖలీఫాలు కట్టవచ్చునని తెలిపారు. అంత భారీ ప్రాజెక్టు కాళేశ్వరమని.. ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందన్నారు. 40 టీ-ఎంసీలతో హైదరాబాద్‌కు శాశ్వతంగా నీళ్లు ఇచ్చే ప్రాజెక్టు కాళేశ్వరమని.. మన పరిశ్రమలకు 16 టీ-ఎంసీల నీళ్లు అందించే ప్రాజెక్టు కాళేశ్వరమని.. 90 మీటర్ల అడుగున ఉండే నీళ్లను 600 మీటర్లపైకి.. ఎత్తిపోసే ప్రాజెక్టు కేసీఆర్‌దేనన్నారు. గట్టి గుండే కాబట్టి అంత పెద్ద ప్రాజెక్టును నిర్మించారని.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. తెలంగాణ సస్యశ్యామలం కావాలని కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరమని.. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ప్రాజెక్టుపై కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. కేసీఆర్‌ని బద్నాం చేయడానికి మాత్రమే కాళేశ్వరం కమిషన్ వేసిందని



విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తూ 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని.. మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పొలాలను ఎండబెడుతోందని.. కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్ హౌస్ పనులు చేసిన మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ముందుకు పిలిచే ధైర్యం రేవంత్ రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం, కాంట్రాక్టర్ల కోసం మాత్రమే పనిచేస్తోందని మండిపడ్డారు. 90 శాతం పంప్‌హౌస్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరుషాన్ని చూపించాల్సిన సమయం వచ్చిందని.. ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదంటూ నిలదీశారు. తెలంగాణ నీళ్లను ఏపీకి తరలించుకుపోతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు కేంద్రానికి ఫిర్యాదు చేయడం లేదని.. గోదావరి - పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును తక్షణమే అడ్డుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. చంద్రబాబు ఎన్డీఏలో ఉన్నందున జల దోపిడి చేసినా రాష్ట్ర బీజేపీ నాయకులు ప్రశ్నించడం లేదన్నారు. ఎనిమిది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి కేంద్రం నుంచి ఏమీ తేవడం లేదన్నారు. బీజేపీలో ఉన్న ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను ఈటల రాజేందర్ తీసుకోవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల రాజేందర్ తీసుకోవాలన్నారు. గోదావరి నీటిలో వెయ్యి టీ-ఎంసీల హక్కును సాధించే వరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మంచిర్యాల, రామగుండం ప్రాంతంలో ధర్నాకు వస్తున్న జాగృతి కార్యకర్తలను అరెస్టు చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం ఎందుకు ఇంత భయపడుతున్నది? ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోమన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చేయనివ్వకపోతే జిల్లాల్లో, గల్లీల్లో ధర్నా చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ప్రాంగణం మంగళవారం ఉదయం ఉద్రిక్త వాతావరణాన్ని చూసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జారీ చేసిన నోటీ-సులకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఈ ధర్నాకు భారీ సంఖ్యలో జాగృతి కార్యకర్తలు తరలివచ్చారు. కవిత తన వ్యాఖ్యలతో ఈ వ్యవహారాన్ని పూర్తిగా రాజకీయ కుట్రగా అభివర్ణించారు. కేసీఆర్ తన గట్టి గుండెతోనే కాళేశ్వరం లాంటి మహత్తర ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. 'ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించబడ్డాయి. ఇలాంటి ప్రాజెక్టుపై ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. కాళేశ్వరం కమిషన్ కాదు, ఇది కాంగ్రెస్ కమిషన్. ప్రాజెక్టును బద్నాం చేయడమే వారికి గోల్,' అని విమర్శించారు. బీజేపీపై కూడా కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణ బీజేపీ నేతలు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదు. ఎన్డీఏలో చంద్రబాబు ఉన్నాడన్న కారణంతో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోవడం లేదు. ఒకే ఒక తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా నోరు విపించకపోవడం శోచనీయం. ఆయన కనీసం బనకచర్ల ప్రాజెక్టు విషయాని-కై-నా స్పందించాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావాల్సిన బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలి,' అన్నారు. ఈ ధర్నా సందర్భంగా పోలీసులు జాగృతి కార్యకర్తలను అరెస్ట్ చేసిన అంశాన్ని కూడా కవిత తీవ్రంగా ఖండించారు. 'మంచిర్యాల, రామగుండం ప్రాంతాల నుంచి ధర్నాకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేయడం ఎంత దుర్మార్గం. ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఊరుకోబోము. హైదరాబాద్‌లో అవకాశం ఇవ్వకపోతే, జిల్లాల్లో, గల్లీల్లో ధర్నాలు చేస్తాం. ఇది ఉద్యమం,' అని స్పష్టం చేశారు. తుదిగా, గోదావరి నీటిపై తెలంగాణకు వున్న హక్కును సాధించే వరకు తమ పోరాటం ఆగదని, తెలంగాణ జాగృతి ఉద్యమం మరోసారి సజీవంగా మారిందని కవిత జోష్ చూపించారు. ఈ ధర్నా ద్వారా కవిత తిరిగి బలమైన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించినట్టు- రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# కొత్త రేషన్ కార్డుల దందా!

**హైదరాబాద్:** గ్రేటర్ పరిధిలో కొత్త రేషన్ కార్డుల దందా బాహాటంగా కొనసాగుతోంది. సుదీర్ఘకాలం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తుండడంతో పేదలు పెద్ద ఎత్తున మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు, వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు తెల్ల రేషన్‌కార్డు (ఆహార భద్రత)తో ముడిపడి ఉండడంతో ప్రాధాన్యం పెరిగినట్లయింది. దీంతో పేద కుటుంబాలు మీ సేవ కేంద్రాలను ఆశ్రయించి కొత్త కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటున్నప్పటికీ.. క్షేత్రస్థా విచారణ మాత్రం ముందు సాగడం లేదు. దరఖాస్తుదారుల అవసరాన్ని సొమ్ము చేసుకునేందుకు మీ సేవ కేంద్రాల నిర్వాహకులు, ఆపరేటర్లు దళారులుగా అవతారమెత్తి కనీసం కొంత ఖర్చు (రూ.3000 నుంచి 5,000 వరకు) భరించేందుకు సిద్ధమైతే పక్షం రోజుల్లో క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేయించి కార్డు చేతిలో పెడతామని పేదలను నమ్మిస్తూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పౌర సరఫరాల సిబ్బంది సైతం మధ్యవర్తుల ద్వారా వ చ్చిన దరఖాస్తులను మాత్రమే పరిశీలించి రేషన్ కార్డుకు అర్హులుగా సిఫార్సులు చేస్తున్నట్లు తెలుస్తోంది. సిఫార్సులు లేని దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడం గమనార్హం.

**2.66 లక్షలకుపైగా దరఖాస్తులు**

గ్రేటర్‌లోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలో రెండు నెలలుగా కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా సుమారు 2.66 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పదేళ్లలో పెద్దగా రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంతో కొత్త కార్డుల కోసం తాకిడి పెరిగినట్లయింది. పెళ్లి చేసుకుని అత్తగారింటికి వచ్చిన కోడళ్లు, కొత్తగా జన్మించిన పిల్లలు రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్నారు. మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న మొత్తం దరఖాస్తుల్లో ఇప్పటి వరకు క్షేత్రస్థాయి విచారణ పూర్తయి పదిశాతం మించి కార్డులు కూడా మంజూరుకు నోచుకోనట్లు తెలుస్తోంది. మెజార్టీ దరఖాస్తులు పెండింగ్‌లో మగ్గుతుండగా, సిఫార్సు దరఖాస్తులు మాత్రం స్పీడ్‌గా విచారణకు నోచుకొని మంజూరు అవుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.

**ప్రజాపాలన దరఖాస్తుల పరిస్థితి సైతం..**

ప్రజాపాలనలో అందిన దరఖాస్తుల ఆధారంగా సర్వేలో విచారణ పూర్తయిన వాటికి కూడా మధ్యవర్తుల సిఫార్సులు లేకుండా మోక్షం లభించడం లేదు. విచారణ పూర్తయిన దరఖాస్తులకు సిఫార్సు ఉంటే మాత్రం కార్డులు ఠంచన్‌గా మంజూరవుతున్న సంఘటనలు అనేకం. మిగితావి పెండింగ్‌లో మగ్గుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన కొత్తలో నిర్వహించిన ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం సుమారు 5.73 లక్షల కుటుంబాలు దరఖాస్తు చేసుకున్నాయి. సమగ్ర సర్వే ద్వారా మొత్తం 22 లక్షల కుటుంబాల వివరాలు సేకరించారు. అందులో రేషన్ కార్డులు లేని సుమారు 83 వేల కుటుంబాలను గుర్తించారు. వాటిపై నిబంధల ప్రకారం విచారణ నిర్వహించి 70 శాతం కుటుంబాలుగా అర్హులు అని తేల్చారు. పారదర్శకత కోసం వార్డు సభల్లో లబ్దిదారుల



జాబితాను ప్రకటించిన తర్వాతే కార్డుల మంజూరుకు సిఫార్సు చేయాలని జీహెచ్‌ఎంసీ భావించినప్పటికీ.. తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో వార్డు సభలు వాయిదా పడి ప్రక్రియ ముందుకు సాగలేదు. జీహెచ్‌ఎంసీ పరిధిలో లేని శివారు ప్రాంతాల దరఖాస్తుదారుల్లో అర్హుల జాబితా ప్రకటించారు. వాటి మంజూరుకు కూడా మధ్యవర్తుల సిఫార్సు తప్పడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

## మొదటి పేజి తరువాయి

### రైతుభరోసా బకాయిలు చెల్లించాలి

ఆగ్రహం వ్యక్తంచేశారు. కోడెల మరణాలతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15 కల్లా రుణమాఫీ చేస్తామంటూ దేవుళ్ల మీద ఒట్టు పెట్టి, మాట తప్పడం తెలంగాణకు శాపంగా మారిందని చెప్పారు. కోడెలకు పచ్చిగడ్డి, కుడితి పెట్టడానికి ఈ రాష్ట్రంలో డబ్బు లేదా? అని ప్రశ్నించారు.

**కాంగ్రెస్ పాలన ఆగమాగం జగన్నాథం**

కాంగ్రెస్ పాలన ఆగమాగం జగన్నాథం అన్నట్టుగా ఉన్నదని, ఏ ఒక్క హామీ అయినా పూర్తిగా నెరవేర్చారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడితే, రేవంత్‌రెడ్డి మాత్రం అబద్ధాల్లో అగ్రగామిగా నిలిపారని దుయ్యబట్టారు. నోరు కట్టుకుంటే ఏడాదికి రూ.40 వేల కోట్లు రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి.. మరి నోరు ఎందుకు కట్టుకుంటలేదో అర్థం కావడం లేదని చురకలంటించారు. మార్చి 31 కల్లా రైతుభరోసా డబ్బులు అందరికీ ఇస్తానని చెప్పారని, కానీ జూన్ వచ్చినా యాసంగి రైతుభరోసా పడలేదని పేర్కొన్నారు. వడ్ల కుప్పల మీద ఊపిరాగిపోతుంటే, పిట్టల్లాగా రైతులు రాలిపోతుంటే, అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేకపాయెనని మండిపడ్డారు. మరణించిన రైతులను పరామర్శించలేదని, ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదని, రైతు బీమా ప్రీమియం చెల్లించకపోవడంతో అది కూడా నిలిచిపోయిందని విమర్శించారు. సన్న ధాన్యం పండించిన రైతులకు రూ.500 బోనస్ ఇవ్వడం లేదని, ఇప్పటికే ప్రభుత్వం రూ.1,100 కోట్లు పెండింగ్‌లో పెట్టిందని విమర్శించారు. తక్షణమే రైతులకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రభుత్వం జొన్నలు కొని ఇప్పటికీ ఒక్క రూపాయి చెల్లించలేదని అసహనం వ్యక్తంచేశారు.

### నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా ఉండి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఆడబిడ్డ, తమ్ముడి కళ్లల్లో ఆనందాన్ని చూస్తుంటే భావోద్వేగానికి లోనవుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పనిచేస్తే వారి నుంచి వచ్చే స్పందన గొప్పగా ఉంటు-ందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా సన్నబియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. పది సంవత్సరాల్లో మాజీ సీఎం కేసీఆర్‌కి రేషన్ కార్డులు కూడా ఇవ్వాలనే ఇంగిత జ్ఞానం లేదని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో 19 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులో జమచేశామని ప్రకటించారు.

### ఇక ఎక్కువ కాలం పెండింగ్‌లో పెట్టం

అధికారుల కమిటీ నివేదికను గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తామన్నారు. ఉద్యోగుల డిమాండ్లన్నీ పరిష్కరించాలన్న తపనతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకుపోతున్నామని, అదే సమయంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు 57 సమస్యలను వివరించారు. ఉద్యోగుల పదవీ విరమణ వయసు 61 నుంచి 62కు పెంచాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని, వయసు పెంచొద్దని వారితోపాటు పలువురు నేతలు కోరారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ సమస్య పరిష్కరించాలని, 33 జిల్లాలకు డీఈఓ పోస్టులు మంజూరు చేయాలని పీఆర్‌టీయూ టీఎస్ ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి కోరారు. 317 జీఓ సమస్యను పరిష్కరించాలని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేశ్ విన్నవించారు. సమావేశంలో ఐఏఎస్ అధికారుల కమిటీ ఛైర్మన్ నవీన్ మిత్తల్, సభ్యులు లోకేశ్‌కుమార్, కృష్ణ భాస్కర్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, జీఏడీ ముఖ్య కార్యదర్శి మహేష్ దత్ ఎక్కాతోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు ముజీబ్, శ్యామ్, లచ్చిరెడ్డి, సదానందంగౌడ్, చావ రవి, మధుసూదన్‌రెడ్డి, జగదీశ్, హనుమంతురావు, సైదులు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. ఈసారి సమావేశంలో రెండు జేఏసీలు ఒకే ఐకాసగా పాల్గొనడం విశేషం.

### ఎర్రగడ్డ ఆస్పత్రి ఘటనపై ప్రభుత్వం సీరియస్

గురైన రోగులను పరామర్శించిన ఆయన, జరిగిన ఘటనపై విచారం వ్యక్తం చేశారు. కాగా, ఆసుపత్రికి కలుషిత ఆహార పదార్థాలను సరఫరా చేసిన డైట్ కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగించాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అస్వస్థతకు గురైన వారందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. అధికారులు అస్వస్థతకు గురైన వారిలో 18 మందిని మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉస్మానియాలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి తెలుసుకున్నారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ నెల రెండున రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున అందించిన ఒక స్వీట్ వల్లే ఇది జరిగిందని వైద్య సిబ్బంది అనుమానం వ్యక్తం చేస్తున్నారని, ఇతర ఆహార పదార్థాలతోపాటు వాటి శాంపిల్స్ కూడా పరీక్షలకు పంపించామని మంత్రి తెలిపారు. పరీక్షల అనంతరం వచ్చిన నివేదిక ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, నిజనిర్ధారణకోసం డీఎంఈతో కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. అలాగే బోరబండ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో ఇలాంటి సంఘటన జరగడం, ఓ రోగి చనిపోవడం బాధాకరమని ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. మానసిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

### బీజేపీ ఎంపీ.. కాంగ్రెస్‌కు వత్తాసు

మద్దతుగా మాట్లాడిన తీరు కాంగ్రెస్-బీజేపీ బంధాన్ని మరోసారి బయటపెట్టిందన్న చర్చ మొదలైంది. కౌన్సిల్‌లో తానొక ఎంపీగా, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా సమావేశాలకు హాజరయ్యాననే విషయాన్ని మరిచిన రఘునందన్‌రావు ఫసీయుద్దీన్‌కు న్యాయవాదిలా వ్యవహరించారు. కాంగ్రెస్‌కు మద్దతుగా తమ ఎంపీ మాట్లాడటం విస్మయం కలిగించిందని స్వ యంగా బీజేపీ కార్పొరేటర్ చెప్పడం గమనార్హం. బాబా ఫసీయుద్దీన్ లంచాల వేధింపులు తట్టుకోలే బీఆర్ఎస్ డివిజన్ మైనార్టీ నాయకుడు సర్దార్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఎక్కడంటూ మేయర్ విజయలక్ష్మిని బీఆర్ఎస్ సభ్యులు నిలదీశారు. మేయర్ బదులిస్తూ బాబా వస్తాడని, చైర్‌పై నోరు పెంచొద్దని అన్నారు. ఆత్మహత్య బాధాకరమని పేర్కొన్నారు. ఈ విషయంలో తనను బెదిరించవద్దని, ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదైందని, చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో
## 12 నుంచి 17 వరకు అమ్మ మాట - అంగన్వాడి బాట



మిర్యాలగూడ జూన్ 4:– (వార్త మిర్రర్)

మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఈ నెల 12 నుండి 17 వరకు అంగన్వాడిలలో పిల్లలను చేర్పించేందుకు అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ 3 సంవత్సరాల పైన పిల్లలను ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ తరగతిలో చేర్పించేందుకు అంగన్వాడి బాట నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ముఖ్యమైన భాగమని సమాజం గుర్తించాలని కోరారు. ఇందుకు ప్రభుత్వం ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ మెటీరియల్ సరఫరా అయ్యిందని ఆమె తెలిపారు. 12న స్వయం సహాయక సంఘాలు, పాఠశాలల ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాపతినిధులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులతో ర్యాలీ అనంతరం సమావేశం, 13న రెండున్నర సంవత్సరాల పిల్లలను గుర్తించి చేర్పించేందుకు తల్లిదండ్రులను కలిసి ఒప్పించడం, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసుకున్న పిల్లలకు గ్రాడ్యుయేషన్ ధృవీకరణ పత్రాలు ఇవ్వడం, 14న మొక్కలు నాటడం, వంటగది శుభ్రపరచడం, 16న అక్షరాభ్యాసం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ టైం టేబుల్, ప్రాముఖ్యత పిల్లలకు తెలియ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.



## బక్రీద్ నమాజ్ కోసం
## ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ జూన్ 4:– (వార్త మిర్రర్)

మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ఈద్గాలో బక్రీద్ నమాజ్ కోసం పారిశుద్ధ్య తదితర ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ బుధవారం పరిశీలించారు. ఈద్గా ప్రార్థనల ప్రాంతాన్ని శుభ్రపర్చాలని, అదేవిధంగా గత సంవత్సరం బక్రీద్, రంజాన్ ఏర్పాట్లు ఏ విధంగా చేశారో అదేవిధంగా ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. బక్రీద్ సందర్భంగా గొర్రెలు, పొట్టేలు తదితర పశువులను ఖుర్బానీ చేసే సందర్భంగా వెలువడే వ్యర్థాలను ఎక్కడ బడితే అక్కడ, మురుగు కాలువల్లో వేయవద్దని కోరారు. మున్సిపల్ చెత్తా వాహనాలు వస్తాయని వాటిలో వ్యర్థాలు వేసి పరిశుభ్ర వాతావరణానికి సహకరించాలని కోరారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి. మాజిద్, ఎంఎ.సలీం ఖాద్రీ, నాయకులు ఎంఎ.సమీఖాద్రీ ఎండి.సాజిద్, అమీర్ షరీఫ్, వసీం షరీఫ్, ఎండి. యూనుస్ తదితరులున్నారు.



## వివాహ మహోత్సవంలో
## పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన
### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

ధర్మోజి గూడెం జయ కన్వెన్షన్ హాల్లో సంస్థాన్ నారాయణపురం వాస్తవ్యులు పందుల వెంకటేశ్వర్ల గౌడ్–మమత గార్ల కూతురు దీప్తి–శ్రీకాంత్ గౌడ్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ వివాహానికి హాజరైన పాలకూరల గిరి గౌడ్, కొండ యాదగిరి గౌడ్, పాలకుర్ల శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ చిలువేరు వీరేశం, బొమ్మ గోని రమేష్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు బద్దం యాదయ్య గౌడ్, వీరమల్ల కేశవులు తదితరులు పాల్గొన్నారు



## ప్రతి రైతు నాణ్యమైన విత్తనాలు కొనాలి.
### - జయశంకర్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీలత
### - కల్వకుర్తి మండల వ్యవసాయ అధికారి సురేష్

కల్వకుర్తి జూన్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:– రైతులు నాణ్యమైన విత్తనాలు కొనాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ అన్నారు. మండల వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ నుంచి వచ్చిన నాణ్యమైన వరి విత్తనాలను ప్రొఫెసర్ శ్రీలత, మండల వ్యవసాయ అధికారి సురేష్ సమక్షంలో రైతులకు పంపిణీ చేయడం జరిగింది. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో విత్తనాల ఎంపికలో విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రైతులు తమ నేల స్వభావానికి అనుగుణంగా,నీటి వసతి ఆధారంగా విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. ప్రస్తుతానికి నాణ్యమైన విత్తనాలు కొన్ని మాత్రమే రావడం జరిగింది. రైతులకి కావాలంటే పాలెంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం వద్ద అందుబాటులో ఉన్నాయని సూచించారు.

# ఎర్రజెండా ద్వారానే అసమానతలు లేని సమ సమాజ వ్యవస్థ సాధ్యం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



మిర్యాలగూడ జూన్ 4:– (వార్త మిర్రర్) పెట్టుబడిదారుల దోపిడీదారులు సమాజంలో అసమానతలు విపరీతంగా పెరిగి ధనికులు మరింత ధనికులుగా పేదవాళ్లు మరింత పేదవాళ్లుగా ఆర్థిక అంతరాలు పెరిగిపోయి పేదరికం సమాజంలో విలయతాండవం చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆరోపించారు. మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలో బుధవారం జరిగిన మిర్యాలగూడ మండలం సిపిఐ మహాసభలో ఆయన మాట్లాడుతూ పేదరికం పెరగడం పెట్టుబడి దారి వ్యవస్థ యొక్క లక్షణం. అసమానతలను పెంచి పోషిస్తుందని ఈ విధానాలకు ప్రత్యామ్నాయంగా ఈ సమాజంలో అసమానతలు . పోవాలంటే, దోపిడి పోవాలంటే అసమానతలు లేని, దోపిడీ లేని వ్యవస్థ రావాలంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. అసమానతలు లేని సమ సమాజ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం కోసం పోరాటం తప్పదని సోషలిజం సమ సమాజం కోసం అవిశ్రాంత పోరాటం సిపిఐ నిర్వహిస్తుందని పేదల తరపున కష్టజీవుల తరపున నిరంతరం ఉద్యమాలు నిర్వహించి అసమానతలు లేని సమాజం కోసం పేదల పక్షాన నిలబడి విప్లవ పోరాటాల చరిత్ర కమ్యూనిస్టుల సొంతమని , నిరంతరం ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టు ఉద్యమాలలో ప్రజలు అధిక . సంఖ్యలో మరింత చైతన్యవంతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఆయన కోరారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించుటకు కృషి చేయాలని కోరారు.మహాసభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ, దామరచర్ల, వేములపల్లి మండలాల కార్యదర్శులు ఎండి సయీద్, డి.లింగనాయక్, జిల్లా యాదయ్య, బిల్లా కనకయ్య, బంటు రాజేశ్వరి, రామలింగం, జి.యాదగిరి, పద్మ, శాంత, వలపట్ల వెంకన్న, జి మట్టయ్య, ముత్తు, జగన్ , సైదమ్మ , రమేష్ , రాములు, బి.మార్తమ్మ, అనిత, ఇద్దయ్య, సిహెచ్ రాములు, లక్ష్మి, దనమ్మ ,రేణుక పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండాను పల్లా దేవేందర్ రెడ్డి ఎగురవేశారు.

## పత్తి సాగు వైపు.. యువ రైతుల చూపు..
### - వర్షం కోసం ప్రార్థనలు చేశా - యువ రైతు జిషాన్ పటేల్





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పండించే ప్రధానమైన పంట తెల్ల బంగారంగా పిలువబడే ప్రత్తి,రైతులు వర్షధార పంటల సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్లో పత్తికి డిమాండ్తో పాటు మద్దతు ధర కలిసి వస్తుండడంతో పంటను వేస్తున్నారు. యువరైతు జిషాన్ పటేల్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తాయనే ఆశతో విత్తనాలు నాటిన వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు వర్షం కోసం ఎదురు ఎదురుచూస్తున్నాం ఈ వానాకాలంలో ఆలస్యంగా రుతుపవనాలు రావడంతో అక్కడక్కడా వర్షాలు కురిసాయి. రైతులు దుక్కి దున్ని అచ్చు తోలి, పత్తి విత్తనాలు వేసాము అయితే విత్తిన నాటి నుంచి నేటి వరకు వర్షాలు కురియకపోవడంతో విత్తనాలు పోట్టి పోతున్నాయి. కొంత మంది బోరు, బావులు ఉన్న రైతులు స్పింక్లర్లు, డ్రిప్ పైపులతో నేలను తడుపుతున్నారు. విత్తనాలు మొలకెత్తేందుకు నానా తంటాలు పడుతున్నారు. చాలా మంది రైతులు పత్తి విత్తనాలు విత్తి వర్షం కోసం చూస్తున్నారు. ఏది ఏమైనా ఈసారి పత్తి రైతులకు వానాకాలం కలిసి వస్తుందా రాదా. అనేది చూడాలి.. వర్షం రావాలని ప్రార్థనలు చేస్తున్నానని అన్నారు

# తెలంగాణ ఉద్యమం నుంచి 20 ఏళ్లు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న



### ప్రభుత్వంలో ఎలాంటి నామినేటెడ్ పదవులు పొందకుండా తీవ్ర నిరాశకు గురయ్యాను

### పార్టీ అవకాశం ఇస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తా -గుండమల్ల సతీష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం గ్రామం గుండమల్ల సతీష్ అనే నేను 2001లో జలదృశ్యం వేదికగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని నెలకొల్పి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి శ్రీకారం చుట్టినప్పటి నుండి మా నాయకుడు కర్నే ప్రభాకర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం నియోజకవర్గంలో గులాబీ జెండాలతో అనేక కార్యక్రమంలో పాల్గొని నాడు టిఆర్ఎస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగానికి సంస్థాన్ నారాయణపురం మండల (టిఆర్ఎస్ వి) అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టాను పదవి బాధ్యతతో మరింత ఉత్సాహంగా పార్టీ కొరకు పని చేస్తూ, విద్యార్థుల సమస్యలపై ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, విద్యాసంస్థల బందులు నిరంతరం పోరాటం చేశాను, నేను పార్టీకి చేస్తున్న సేవలను చూసి కర్నే ప్రభాకర్ సిఫారసుతో పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం లో (టిఆర్ఎస్ వి) రాష్ట్ర కమిటీ లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అవకాశం ఇచ్చారన్నారు, మునుగోడు నియోజకవర్గం లో విద్యార్థి విభాగం బలోపేతంకై, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేవాడిని అన్నారు ఇలా 20 ఏళ్ల రాజకీయ ప్రస్తానాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వంలో ఎలాంటి నామినేటెడ్ పదవులు పొందకుండా తీవ్ర నిరాశకే గురయ్యాను అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడుగా అవకాశం కల్పించాలని ప్రభుత్వం పెద్దలు దృష్టికి తీసుకువెళ్లిన అవకాశము రాలేదన్నారు, ఇటు ఉద్యమాల్లో పార్టీ కొరకు పనిచేసి చదువుని సమయాన్ని కోల్పోయానని చదువులో నైపుణ్యం లేక ప్రభుత్వ ఉద్యోగాలు సైతం రాని పరిస్థితి, ప్రభుత్వంలో ఉన్నప్పుడు నామినేటెడ్ పదవి దక్కలేదు 20 ఏళ్లుగా పార్టీ కొరకు పనిచేస్తూ ఆర్థికంగా చాలా నష్టపోయానన్నారు, పార్టీ ఇకనైనా ఒక ఉద్యమకారుడిగా గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అవకాశం కల్పిస్తారని విశ్వాసంతో ఉన్నాను అన్నారు రిజర్వేషన్లు కలిసి వస్తే సర్పంచ్ గా ఎంపిటిసి, జడ్పిటిసి గా అవకాశం కలిసి వస్తుందనే భావనతో ఉన్నాను అని అన్నారు



## బిజెపి నేత ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి కి ఘన సన్మానం
### - ఊర్కొండ బిజెపి మండల నాయకులు

– కల్వకుర్తి ఊర్కొండ జూన్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:– బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అమెరికాలో కుమారుడి గ్రాడ్యుయేషన్ కార్యక్రమాలలో పాల్గొనేందుకు కుటుంబ సభ్యులతో వెళ్లి అక్కడ ప్రసిద్ధిగాంచిన చికాగో, వంటి మహా నగరాలను సందర్శించి తిరిగి తమ స్వంత గ్రామానికి వచ్చిన శుభ సందర్భంగా మండల నాయకులు తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం, శాలువతో సన్మానించారు.





## భూములు కోల్పోయిన రైతులకు చెక్కులు అందించిన
## ఎమ్మెల్యే జయవీర్, ఎమ్మెల్సీ శంకర్, అదనపు కలెక్టర్ అమిత్

మిర్యాలగూడ , జూన్ 4:–( వార్త మిర్రర్) తిరుమలగిరి సాగర్ మండలం నెల్లికల్ గ్రామంలో నెల్లికల్ ఎత్తిపోతల పథకాలకు సంబంధించి భూములు కోల్పోయిన పట్టాదారులకు భూమి నష్టపరిహార చెక్కులను లబ్ధిదారులకు బుధవారం నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, ఎమ్మెల్సి కె.శంకర్ నాయక్ లుపంపిణీ చేశారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం, సాగు నీరందించుకు పని చేస్తోందని వారు అన్నారు. ఎత్తిపోతల పథకాల వల్ల రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నెల్లికల్ ఎత్తిపోతల పథకాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకర్, తహశీల్దార్ ఎస్.అనిల్ కుమార్, రెవిన్యూ, నీటిపారుదల శాఖ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఒకేరోజు మూడు పేదింటి వివాహాలకు ఆర్థిక సాయం అందించిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

### రెండు కుటుంబాలకు మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 10000 ఆర్థిక సాయం

కడ్తాల్ మండలంలో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు పేదింటి వివాహాలకు వరంగా మారుతున్నాయి. బుధవారం ఒక్కరోజే మూడు వివాహాలకు ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీర మంగళసూత్రాలు ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అందించారు. మంగళపల్లి వసంత నరసింహ దంపతుల కుమార్తె ప్రజ్ఞ వివాహానికి 21000 తో పాటు పట్టుచీరను కానుక అందించారు. అనంతరం కేశమౌని యాదమ్మ జంగయ్య దంపతుల కుమార్తె మౌనిక వివాహానికి 21000 ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. తదుపరి గుర్లకుంట గ్రామానికి చెందిన ఆంగోత్ నాన్కు రమేష్ దంపతుల కుమార్తె అఖిల వివాహానికి 21000 ఆర్థిక సాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను కానుకగా అందించారు. దానికి తోడు మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కేశమో కుటుంబానికి ఆముగోత్ కుటుంబానికి చేరు 5000 రూపాయల చొప్పున 10,000 ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకుడు హన్మ నాయక్ ,డైరెక్టర్ నరేష్, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, మాజీ వార్డ్ సభ్యులు మూడ అశోక్, రామచంద్రయ్య, మహేష్ నాయకులు అమృతం పాండు, మూడ బాలయ్య ,సురేష్, శ్రీను నాయక్ ,మోహన్, రవి, సిద్ది గారి వెంకటేష్, అంజి, శ్రీకాంత్, మూడ రవి ,రాఘవేందర్, గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




## ప్రజలకు పోషకాహారాన్ని అందిస్తున్న పెంపకం దారుల పట్ల వివక్షత చూపడం అన్యాయం

### - గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలి - డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండల కేంద్రంలో గొర్రెల, మేకల పెంపకం దారుల సదస్సులో కురుమ యువ చైతన్య నాయకులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ప్రజలకు పోషకాహారాన్ని అందిస్తున్న పెంపకందారుల పట్ల వివక్షత చూపడం అన్యాయం అన్నారు. గొర్రెలు, మేకల నేత కోసం 5 ఎకరాల భూమిని కేటాయించాలనే నిబంధనలో ఉన్న ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. గ్రామాల్లోని బంజరు, ప్రభుత్వ పోరంబోకు భూములు, చెరువులు అక్రమనకు గురవుతున్నాయని దాని వల్ల గొర్రెలు, మేకలు మేత కోసం నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అటవీశాఖ అధికారుల వేధింపులలు కూడా ఎక్కువయ్యాయని తెలిపారు. ప్రభుత్వం గొర్రెలు, మేకలకు ఏటా నాలుగు సార్లు వార్మింగ్, నట్టల నివారణ మందులు ప్రభుత్వం సరఫరా చేయాలని అన్నారు. ప్రభుత్వం గొర్రెలు మేకల పెంపకం దారులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు గొర్రెలు మేకల పెంపకం దారులకు 90% సబ్సిడీతో షెడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారులు సంఘం నాయకులు పాల్గొన్నారు



## వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఆర్ కృష్ణయ్య

### ఉప్పరి శేఖర్ సగర-జాజుల శ్రీనివాస్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు కీ.శే.వేముల వెంకటేష్ పార్థీవ దేహానికి నివాళులర్పించిన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, వేముల వెంకటేష్ వడ్డెర సంఘం అధ్యక్షుడిగా అ కులానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో బిసి నాయకులు శ్యామ్ కురుమ, గుజ్జ సత్యం, నరేష్ ప్రజాపతి తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు





## భువనగిరి టౌన్ నూతన సిఐ రమేష్ సన్మానించిన పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్

ప్రత్యేక ప్రతినిధి వార్త మిర్రర్ జూన్ 4 : భువనగిరి టౌన్ నూతన సీఐ రమేష్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ ఎస్సీ. ఎస్టీ ,బీసీ అగ్రవర్ణ పేదలపై పై జరుగుతున్న దాడులను అరికట్టాలని, త్వరలో ఎలక్షన్స్ ఉన్నందున రాజకీయ ఒత్తులకు లోన్ అవుతున్నందున టౌన్ లో పోలీస్ పికేట్లు ఏర్పాటు చేయాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడాలని కోరారు సమావేశంలో శ్రీరామ్ శరత్, కంఠం కిషోర్ పటేల్, నర్సింగ్ రావు విజయ్ గౌడ్

## ఘనంగా వనస్థలి శబరిమల అయ్యప్ప దేవస్థానం 28 వ వార్షిక బ్రహ్మోత్సవాలు

ఎల్బీనగర్, 4 జూన్: వనస్థలిపురం వనస్థలి శబరిమల అయ్యప్ప దేవస్థానం 28వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మూడు రోజులపాటు నిర్వహించనున్న బ్రహ్మోత్సవ వేడుకలు మంగళవారం నుండి గురువారం వరకు అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా బుధవారం కనుల వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జామున గణపతి హోమం, సుబ్రహ్మణ్య హోమం, నవగ్రహ హోమములు, మంత్రపుష్పం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రుద్ర హోమం, సుదర్శన హోమం, మూల మంత్ర హోమములు, అంకురార్పణ, ధ్వజారోహణం, కళా హోమాలు, అవాహిత దేవత సాయంకాల ఆరాధన పడిపూజ కార్యక్రమాలను బాదం పూడి నాగ సుబ్రహ్మణ్య శర్మ, వల్లంబట్ల కమలాకర్ శర్మ ( శివ ) ల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ వేడుకలను కనుల పండుగ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏం. విఠల్ యాదవ్, అధ్యక్షులు జి. దాసు గౌడ్, ప్రధాన కార్యదర్శి వి. ఆనంద్ రావు, కోశాధికారి బి. అరవింద్ గౌడ్, సభ్యులు గూడూరు సంజీవరెడ్డి, పున్న ఓంకారం, సలహాదారు రత్నమాల, ఉపాధ్యక్షులు ఈ. కృష్ణారావు, సహాయ కార్యదర్శి శ్రీకాంత్ జాదవ్, సభ్యులు గుండం సత్యనారాయణ, ఎం. భాస్కర్ రావు, కొమ్మిడి కృష్ణారెడ్డి, గోవర్ధన్ రావు, ప్రేమ్ రాజ్, సాయి రిషికేష్ ల పర్యవేక్షణలో వార్షిక బ్రహ్మోత్స వేడుకలను అంగరంగ వైభవంగా జరిపిస్తూ అయ్యప్ప స్వామి వారి కరుణాకటాక్షాలు అందరికి లభించే విధంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.



## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ

సంస్థాన్ నారాయణపూర్ జూన్ 4:( వార్త మిర్రర్)మునుగోడు నియోజకవర్గం లోని చౌటుప్పల్ మున్సిపాలిటీ,సంస్థాన్ నారాయణపురం మండలలాకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేశారు.స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు ఈ పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, మహిళలకు అందించే సంక్షేమ పథకాలు మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తున్నామని తెలిపారు.మొదటి విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసినట్లు వివరించిన ఆయన,మొదటి విడతలో ఇండ్లు రాని పేదలకు రెండో విడతలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి తగిన న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే, త్వరలోనే రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.అనంతరం నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన 33 మంది లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి కొర్ర కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడే రఘు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఇందిరమ్మ పథకం ప్రజల జీవితాలలో వెలుగు నింపే



కార్యక్రమం. ప్రతి అర్హుడికి గృహ సౌకర్యం అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చేకూరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, భక్కతట్ల వెంకటేశం,మంచాల దశరథ, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,గడ్డం వెంకయ్య,అంజయ్య,నాంపల్లి సత్తయ్య, తొలుపూరి యాదగిరి,బొల్లెపల్లి భిక్షం,యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతుల ఏర్పాటు చేయాలి

### ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

దేవరకొండ జూన్ 04 వార్త మిర్రర్ :ఈ నెల12వ తేది నుండి పాఠశాలల పున:ప్రారంభం నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారించి మౌలికవసతుల ఏర్పాటు చేయాలి కోరుతూ.అఖిల భారత విద్యార్థి సమాఖ్య %ూ×ాఖీ% రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా దేవరకొండ ఎంఈఓ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందేసిన ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్ ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేవరకొండ మండలం పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు సకాలంలో పాఠ్య పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, స్కూల్ దుస్తువులు, సరిపడా మూత్ర శాలలు, మరుగుదొడ్లు, అదేవిధంగా, సరిపడా ఉపాధ్యాయులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, మరియు తదితర అనేక సమస్యలు పరిష్కరించే విధంగా తమరి ద్వార ప్రభుత్వాన్నీ కోరుతున్నామని మరియు దేవరకొండలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ఎలాంటి అనుమతులు లేనప్పటికీ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందుకే ముందస్తు సబ్మిషన్లు చేస్తూ విద్యా వ్యాపారం చేస్తున్నారని ఒక బ్రాంచ్ పర్మిషన్తో రెండు మూడు బ్రాంచ్ లు నడుపుతున్నారని ఒలంపియాడ్ టెక్నో



సీబీఎస్ఈ తోక పేర్లు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేల ఫీజులు వసూలు చేస్తా ఉన్నారని ముందస్తు అడ్మిషన్లు చేస్తూ పర్మిషన్ లేని పాఠశాలలని వెంటనే సీజ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అనుమతి లేని పాఠశాలలో విద్యార్థులని చేర్పించి తల్లిదండ్రులు మోసపోవద్దని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి ఎనిమల సాయి, నాయకులు పల్లె కిరణ్ కలుముల ప్రశాంత్ వినయ్ పాల్గొన్నారు.



## నూతన వధువు వరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ జూన్ 04 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణంలో బంజారా కాలనీకి చెందిన అంకూరి రమేష్ నాగమణి వివాహానికి హాజరై వారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ కార్యక్రమంలో %దీ=ా% ఎస్సి సెల్ చందంపేట మండల అధ్యక్షులు తరి గోవర్ధన్ వివిధ మండల నాయకులు అందుగుల సైదులు కొమ్ము ఉదయ్ కుమార్ చాట్ల ప్రశాంత్ ముదిగొండ ఎల్లేష్ కుక్కల మల్లయ్య ఎర్ర రాజు దామోదర్ జాషువా తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తల ముఖాముఖితో ఎన్నో సమస్యలు పరిష్కారం..... మంత్రి పొన్నం ప్రభాకర్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ జూన్ 4 : జీహెచ్ఎంసీ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న స్థానిక సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ బుధవారం వినతి పత్రాలను తీసుకున్నారు. గాంధీ భవన్ లో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్టీఏ మెంబర్ నేతికార్ సురేష్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ లాల్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముఖాముఖి కార్యక్రమంతో ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తమ ఏరియాల్లో ఉన్న స్థానిక సమస్యలను వివరించి పరిష్కరించుకోవచ్చని తెలిపారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ జూన్ 4:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామానికి చెందిన మూడవత్ వెంకటేష్ కు సిఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి )ద్వారా రూ.1,75,000, .చిలుముల ఏడుకొండలు రూ.1,75,000, షేక్ సద్దాం హుస్సేన్ రూ.20,500 మంజూరు అయిన చెక్కులను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ లబ్ధిదారులకు బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే బిఎల్ఆర్, సీఎం రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ ఆనందాన్ని హర్షాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ఇంచార్జి, మాజీ ఎంపీపి షేక్ జిందా, జంకు తండా కాంగ్రెస్ నాయకులు మేరావత్ దాస్యనాయక్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ధనావత్ రమేష్ నాయక్, మాలోత్ బాలాజీ నాయక్, కొండపల్లి యేసు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపి పెద్ద మొత్తంలో ఆ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం రావడానికి కృషి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## వేములవాడ శాసనసభ్యుడు ఆది శ్రీనివాసులు కలిసిన శ్రీ రామ్ శివకుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 4.... వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యుడు ఆది శ్రీనివాస్ ను హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఘనంగా కామ్రేడ్ రావి నారాయణరెడ్డి 118వ జయంతి

దేవరకొండ జూన్ 04 వార్త మిర్రర్ :
దేవరకొండలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో బుధవారం నాడు సిపిఐ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు,మాజీ ఎంపీ అమరజీవి కామ్రేడ్ రావి నారాయణరెడ్డి 118వ జయంతి నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి హాజరై కామ్రేడ్ రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పులమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ...భూమికోసం,భుక్తికోసం,వెట్టిచాకిరి విముక్తికోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రావి అగ్రభాగాన ఉండి పోరాటం నిర్వహించాడన్నారు.అనంతరం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి నుండి ఎంపీగా పోటీ చేసి మొదటి ప్రధానమంత్రి నెహ్రూకు మించిన ఓట్లు సాధించి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాడని అన్నారు.రావి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలని,నేటి యువత రావి నారాయణ రెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి, సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, సీనియర్ నాయకులు యాసాని పాండురంగారెడ్డి,




మండల కార్యవర్గ సభ్యులు జూలూరి వెంకట్రాములు, పట్టణ సహాయ కార్యదర్శి జూలూరి జ్యోతిబస్, నాయకులు ఏషామోని మల్లేష్, పిరాటి అంజయ్య, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టెపు శివకుమార్, సహాయ కార్యదర్శి ఎనిమల సాయి, కాటం కేశవులు, మునుగోడు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం అమూల్యమైనదిఅప్పుల కోసం దాన్ని కోల్పోకండి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 4ప్రపంచంలో ఏదైనా తిరిగి పొందవచ్చు కానీ ప్రాణం ఒక్కసారి పోయిన తరువాత, దాన్ని వెనక్కి తీసుకునిరాలేం. చాలామంది జీవితాంతం కలలు కంటారు. ఇల్లు, వాహనాలు, ఆస్తులు, భవిష్యత్ భద్రత కోసం అప్పులు చేస్తారు. అలా కూడబెట్టుకున్న ఆస్తులు, చివరికి వాళ్లకే ఒత్తిడిగా మారి పోతున్నాయి. వాస్తవ%శీ% ఏంటంటే... వడ్డీలు పెరుగుతున్నాయి, ఆదాయం తగ్గుతోంది. నిన్ను నమ్ముకున్న కుటుంబం ఎదురు చూస్తుంటే, నువ్వు మాత్రం ఆస్తుల మధ్య నిద్రలేని రాత్రులు గడుపుతున్నావు. అనేక మంది క్షణికావేశంలో ప్రాణం తీసుకుంటున్నారు. వాళ్లు తప్పించుకుంటారు, కానీ వాళ్ల కుటుంబాలు ఎప్పటికీ ఆ మానసిక బాదల బారిన పడతాయి. మిత్రమా ఒక ప్రశ్న:నీ బాధలు తీరని ఆస్తులు, అంతస్తులు, వాహనాలు, ఆడంబరాలు ఎందుకు కావాలి.? ఇటీవల కాలంలో యువత ఎక్కువ చదువుకున్న వారు, చదువు లేని వారు అంతా... తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలని అత్యాశతో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల మాయలో పడి ఉన్నవన్నీ తాకట్టులు, అమ్మకాలు చేస్తున్నారు. తర్వాత ఆ బెట్టింగ్ లలో అన్నీ పోగొట్టుకుని, కుటుంబ సభ్యులకు ఏలా చెప్పాలో తెలియక, మిత్రులకి బంధువులకి కూడా చెప్పుకోలేక... అప్పులు ఇచ్చిన కొన్ని యాప్ లోన్స్ వారు పెట్టే టార్చర్ తట్టుకోలేక, క్షణికమైన ఆవేశంలో ప్రాణాలు కోల్పోతున్నారు. ఒక ఇల్లు కోల్పోతే తిరిగి కొనగలవు, కానీ ఒక మనిషిని కోల్పోతే తిరిగి పొందలేము. నాకు తెలిసిన వృద్ధజంట, ఇల్లు ఒక్కటి మినహా మిగిలిన ఆస్తి మొత్తం అమ్మేసి బ్యాంకులో రూ.3 కోట్ల రూపాయలు ఫిక్స్ చేశారు. ఇప్పుడు వాళ్లకు నెలకు రూ 2 లక్షల వడ్డీ వస్తోంది. వాళ్లు ప్రశాంతంగా, గౌరవంగా, హ్యాపీగా జీవిస్తున్నారు. కానీ మీరు.? ఒక్క ఇంటి కోసం 50 లక్షలు అప్పు చేసి, రెండు లక్షల వడ్డీ కట్టలేక ఒత్తిడిలో నిద్ర కోల్పోతున్నారా.? అదే 50 లక్షలు



చేతిలో ఉండి ఉంటే, లగ్జరీ ప్లాట్‌లో 40వేలు రెంట్ కట్టి, మిగిలిన డబ్బుతో జీవితం సులభంగా గడిపే అవకాశం ఉండేది. ఆస్తి కాదు, ఆనందం అవసరం. ఇల్లు, ఆస్తులు కాదు, ప్రశాంతం ముఖ్యం. మీరు వెళ్లిపోతే, అప్పులు కాదు... నిన్ను నమ్ముకున్న వాళ్లు మాత్రమే అనాథలవుతారు. దయచేసి ఆలోచించండి: ఆస్తుల పేరుతో అప్పుల భారం మోసి, ప్రాణాన్ని తాకట్టు పెట్టకండి. ప్రతి కష్టానికి కుటుంబ సభ్యులతో బంధుమిత్రులతో పంచుకుంటే ఏదో దారి దొరుకుతుంది తప్పకుండా...నీ మరణం ఒక్కటే మార్గం కాదు మిత్రమా... ఆలోచించు నీ వెనుకున్న కుటుంబాన్ని, నిన్ను నమ్ముకున్న వాళ్ళని... అలా వదిలేసి వెళ్లిపోవడం ఎంతవరకు సమంజసం.(తిరుమల శంకర్)

# అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 04
మునుగోడు నియోజకవర్గం లోని చౌటుప్పల్ మున్సిపాలిటీ,సంస్థాన్ నారాయణపురం మండలలాకు చెందిన అర్హులైన లబ్దిదారులకు బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు నియామక పత్రాలు అందజేశారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ హనుమంతరావు,చేతుల మీదుగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు ఈ పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, మహిళలకు అందించే సంక్షేమ పథకాలు మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తున్నామని తెలిపారు.మొదటి విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసినట్లు వివరించిన ఆయన,మొదటి విడతలో ఇండ్లు రాని పేదలకు రెండో విడతలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి తగిన న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే, త్వరలోనే రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.18 నెలల ప్రజా పాలనలో బాగంగా నియోజవర్గంలో ఇంత మంది పేదలకు ఇళ్ల నిర్మాణ పత్రాలు పంచడం సంతోషం.గత కాంగ్రెస్ హయాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లే వెళ్లే తప్ప పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ లో ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు.నియోజక వర్గానికి 10 వేల ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేద





ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఇందిరమ్మ పథకం ప్రజల జీవితాలలో వెలుగు నింపే కార్యక్రమం. ప్రతి అర్హుడికి గృహ సౌకర్యం అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని తెలిపారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చేకూరుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, సంజీవరెడ్డి, నాయకులు మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఇంచార్జి పబ్బు రాజు గౌడ్,మెదుగాల రమేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,ఎండి హన్ను బాయ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కుమ్మరి వృత్తిని ఆదుకోవాలి

### - ఎమ్మెల్సీ నెలికంటి సత్యం



వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూన్ 04 : చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని తంగేడి పల్లి గ్రామంలో కుమ్మరి వృత్తిదారులు చేస్తున్న కుండల పరిశ్రమని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కుమ్మరులు మట్టి పరికరాలు తయారు చేసుకోవడానికి.ప్రభుత్వ సహకారం అందించాలని కుమ్మరి మృతి దారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి.. కుండలు తయారు చేస్తున్న వృత్తిదారులకు.100 కోట్లు కేటాయించి ఆదుకోవాలని కోరారు...మట్టి పరికరాలు తయారు చేస్తున్న కుమ్మరి వృత్తికి స్థలాలు లేవని.. ప్రతి గ్రామానికి రెండు ఎకరాల భూమి కేటాయించి,. నట్లయితేకుండలు కాల్చుకోవడానికి వాముల నిర్మించుకొని.షెడ్లు వేసుకుని చేసుకోవడానికి అవకాశం ఉంటుందని లబ్ధిదారులు తెలిపారు పాటరిట్రైనింగ్ సెంటర్లు పెట్టి గృహపకరణాలు తయారు చేసుకోవడానికి శిక్షణ ఇచ్చి



ఈ కుటీర పరిశ్రమకు ప్రభుత్వ సహకారం అందించినట్లయితే కుమ్మరి వృత్తిదారులు యువకులు కూడా నేర్చుకునే అవకాశం ఉందని తెలిపారుచెరువులో ఉన్నటువంటి మట్టిని ప్రభుత్వమే అందించినట్లయితే బాగుంటుందని అన్నారు.భేషరతుగా మట్టి తీసుకొచ్చుకోవడానికి అవకాశం ఇవ్వాలని కుమ్మరులు కోరారు.వృత్తి పరికరాలు అధునాతనమైనవి వచ్చినందున సబ్సిడీతో పరికరాలు అందించాలని అదేవిధంగా మట్టి పరికరాలు తయారు చేస్తున్న కుమ్మరులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.వారి వెంట సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, రొండి నరసింహ, టంగుటూరి రాములు, ఎస్ ఏ రహమాన్, దాసరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్బిఐ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వీటీ కి సత్కారం

దేవరకొండ జూన్ 04 వార్త మిర్రర్ :
దేవరకొండ పట్టణంలో ఎస్బిఐ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఎన్ వి టి నిమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారుఈ సందర్భంగా సామాజికవేత్త జాతీయ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మన దేవరకొండ వాసి రాష్ట్ర అధ్యక్షులుగా ఎదగడం ఎంతో గర్వకారణం అని, వారి సేవలు బ్యాంకు ఉద్యోగులకు కస్టమర్లకు ఎనలేనివని కొనియాడారు.అదే నూతన ఉత్సాహంతో ప్రజలకు ఇంకా చేరువై తమ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత, ఎండి అబ్దుల్ కలాం , ఎండి ఖాదర్ బాబా , గండూరి లక్ష్మణ్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ఫణీంద్ర, బ్యాంకు సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



## రామస్వామి సగర కుటుంబానికి రాష్ట్ర సంఘం ఇన్సూరెన్స్ చేయూత

### బాధిత కుటుంబానికి రూ. 2 లక్షల చెక్కును అందజేసిన రాష్ట్ర సగర సంఘం

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : నాగర్ కర్నూల్ పట్టణ సగర సంఘం అధ్యక్షులు కొమ్ముల బాలయ్య సగర తమ్ముడు కొమ్ముల రామస్వామి సగర గత ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదం లో మరణించగా రాష్ట్ర సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన లో సభ్యత్వం పొందడంతో వచ్చిన ఇన్సూరెన్స్ డబ్బులు రూ.2,00,000/- లు మరణించిన రామస్వామి కుటుంబానికి అందజేస్తున్న రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర ,దిండి శేఖర్ సగర, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు బంగారు ఆంజనేయులు సగర, కానుగంటి శ్రీనివాస్ సగర, నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ సగర, ప్రధాన కార్యదర్శి వేముల సుధాకర్ సగర, కోశాధికారి పడకంటి రాజు సగర, గ్రేటర్ అధ్యక్షులు మోడల రవి సగర, ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, నల్గొండ జిల్లా అధ్యక్షులు రవికుమార్ సగర,టౌన్ అధ్యక్షులు బాలయ్య సగర, అచ్చంపేట నియోజకవర్గం ఇంచార్జ్ మధంశెట్టి వెంకటయ్య సగర, ఏం ప్యారడైజ్ షోరూం అధినేత నర్సింహ సగర తదితరులు పాల్గొన్నారు

# జులై 21 నుంచి పార్లమెంట్

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకూ జరుగుతాయి. ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజూ బుధవారం విలేకరులకు తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ తేదీలను సిఫార్సు చేసిందని,ఈ మేరకు సమావేశాలను ఖరారు చేశామని ఆయన వివరించారు. ఆపరేషన్ సిందూర్ ఇతర వీషయాలను చర్చించేందుకు వెంటనే పార్లమెంట్ ప్రత్యేక సెషన్ ఏర్పాటు జరగాలని ప్రతిపక్షాలు, ప్రత్యేకించి కాంగ్రెస్ పట్టుబడుతోంది. ఈ దశలోనే విపక్షాల డిమాండ్ గురించి ఏమి చెప్పకుండా ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను వెల్లడించింది. మరి ప్రతిపక్షాల డిమాండ్ గురించి ఏం చెపుతారు? అని విలేకరులు ప్రశ్నించగా , అన్ని విషయాలను పార్లమెంటరీ నిబంధనల మేరకు వర్షాకాల సమావేశాల్లోనే చర్చించవచ్చునని మంత్రి జవాబు ఇచ్చారు.

## ఊహించని రీతిలో జనం వచ్చారు: సిఎం సిద్ధరామయ్య

ఊహించిన దానికన్నా ఎన్నోరెట్ల మంది జనం రావడం వల్లనే తొక్కిసలాట ఘటన చోటు చేసుకుందని ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య మీడియా సమావేశంలో చెప్పారు. స్టేడియం కెపాసిటీ 35 వేలు కాగా 2 3లక్షల మంది జనం తమ అభిమాన క్రికెట్ జట్టు విజయోత్సవంలో పాల్గొనడానికి స్టేడియం వద్దకు చేరుకున్నారని ఆయన చెప్పారు. తొక్కిసలాటలో 11 మంది చనిపోయారని, మరో 33మంది తీవ్రంగా గాయపడ్డారని ముఖ్యమంత్రి చెప్పారు. 'ఇది చాలా తీవ్రమైన దుర్ఘటన. దాదాపు 14 మంది ఔట్‌పేషంట్లుగా చికిత్స తీసుకున్నారు. నేను బౌరింగ్ ఆస్పత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించాను. ఇలాంటి ఘటన ఇంతకు ముందు ఎన్నడూ జరగలేదు. ఘటనపై ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది' అని ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో చేసిన ప్రకటనలో తెలిపారు. 'జనం ఊహించినదానికన్నా ఎన్నో రెట్లు ఎక్కువ మంది వచ్చారు. విధాన సౌధ ముందు దాదాపు లక్ష మంది జనం చేరారు. అయితే అక్కడ ఎలాంటి ఘటనా చోటు చేసుకోలేదు. అయితే చిన్నస్వామి స్టేడియం వద్దనే మరణాలు సంభవించాయి. కర్నాటక క్రికెట్ అసోసియేషన్ కానీ, ప్రభుత్వం కానీ ఎవరు కూడా ఇంత మంది జనం వస్తారని భావించలేదు. స్టేడియంలో 35 వేల సీటింగ్ కెపాసిటీ ఉంది. అంతకంటే కాస్త ఎక్కువ మంది వస్తారని మేము అనుకున్నాం. అయితే దాదాపు 2 3లక్షల మంది అక్కడ గుమికూడారు' అని ముఖ్యమంత్రి చెప్పారు.

